నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్
ఆదివారం 26 అక్టోబర్ 2025 : పేజీలు 8





## బీసీసీ అధ్యక్ష ఎంపికలో

# బంధు ప్రీతి?

- కీలక అధినేత బంధువుకు జిల్లా పగ్గాలు
- గోల్కొండ హోటల్లో పరిశీలకులతో భేటీ ?
- తుంగలో తొక్కిన హై కమాండ్ మార్గదర్శకాలు
- స్థానికేతరుడికి పగ్గాలు వద్దంటున్న పార్టీ కేడర్
- పారదర్శకంగా డిసిసి ఎన్నిక జరపాలని డిమాండ్




రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25) : డీసీసీ ఎన్నిక పారదర్శకంగా జరిగేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎన్నికలో బంధుప్రీతి, పైరవీ కారులకు పెద్ద పీట వేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తోన్నాయి. ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. హై కమాండ్ ఆదేశాలనే బేకాతార్ చేస్తున్నట్లు పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.

మిగతా 2లో




## సమాజంలో యాదవుల పాత్ర

# కీలక భూమిక

**బితెలంగాణ పశువర్దన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25) : శంషాబాద్ మున్సిపల్‌లో బస్టాండ్ వద్ద యాదవ సంఘం సదర్ సమ్మేళనం గణనంగా నిర్వహించారు. ఈ సదర్ ఉత్సవాల్లో పశువర్ధన శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీయూఎఫ్ఐసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పశుపోషణలో యాదవ సామాజిక వర్గ్వగం మొదటి నుంచి కీలకమైన పాత్ర పోషిస్తున్నారు అందుకు నేటికీ యాదవులు ప్రముఖ భూమికనే నిర్వహించి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉన్నార న్నారు. ఈ కార్యక్రమంలో విధ పార్టీ నాయకులు యాదవ సంఘం సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## బరితెగించిన బెల్ట్ షాప్

# యాజమానులు

- ఒకపక్క మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల మరోపక్క బెల్ట్ షాప్
- చీకటి పడిందంటే చాలు మందు బాబుల వీరంగం తో భయభ్రాంతులకు గురవుతున్న విద్యార్థినిలు
- చోద్యం చూస్తున్న నార్సింగి పోలీసులు
- మామూళ్ల మత్తులో మునిగిపోయిన రక్షక భటులు



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25)

2 లో



## గౌడవెల్లిలో అక్రమ సెల్లార్ తవ్వకం

- అనుమతులు లేకుండా పనులు
- కంపెనీపై చట్టపరమైన చర్యలు : వార్డ్ ఆఫీసర్

మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్,25):
గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ గౌడవెల్లి వార్డు కార్యాలయం పరిధిలో ఎటువంటి అనుమతులు తీసుకోకుండా గత...

మిగతా 3లో

## ఎల్లకొండ శివాలయంలోని

## పురాతన జైన విగ్రహాలను

# పరిరక్షిస్తాం...



- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి
- ఎల్లకొండ శివాలయాన్ని సందర్శించిన కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎమ్మెల్యే కాలే యాదయ్య
- ఎల్లకొండ శివాలయంలో పూజలు నిర్వహించిన కలెక్టర్, ఎమ్మెల్యే



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25):

3 లో

# బరితెగించిన బెల్ట్ షాప్ యాజమానులు

గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25)

బడి గుడి ప్రార్థన స్థలాలు ఉన్న ప్రాంతంలో మద్యం షాపులకే అనుమతులు ఇవ్వరు అబ్కారీ శాఖ. కానీ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బైరాగి గూడ లో మైనారిటీ గురుకుల పాఠశాల కు ఆనుకొని ఏకంగా బెల్ట్ షాపును దశాబ్ద కాలం నుండి నిర్వహిస్తున్న చర్యలు తీసుకోవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారు. చీకటి పడిందంటే చాలు మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నారు. ఏకంగా రోడ్లపై కూర్చుని మద్యం సేవిస్తుండడంతో. ఈ పరిసరాల్లోకి మహిళలు చిన్నారులు రావడానికి భయపడుతున్నారు. ప్రతి నిత్యం పోలీసులు గస్తి నిర్వహిస్తున్నప్పటికీ మద్యం విక్రయించే బెల్ట్ షాపు కనబడక పోవడం విడ్డూరం. బెల్ట్ షాప్ యజమాని ఇచ్చే మామూళ్లకు ఆశపడి పోలీసులు పట్టించుకోవడం లేదని స్థానికులు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు.

బెల్ట్ షాప్ నిర్వహించడమే కాకుండా ఏకంగా సిట్టింగ్ రూమ్ ని సైతం ఏర్పాటుచేసిన బెల్ట్ షాప్ యజమాని మొదట దుకాణంలో కిరాణా సామాన్లతో పాటు కోటర్లు అమ్మడం ప్రారంభించాడు. కిరాణా దుకాణం కంటే మద్యం వ్యాపారమే బాగా నడవడంతో పాటు లాభాలు రావడంతో పూర్తిస్థాయిలో మద్యం ను అమ్మడం ప్రారంభించాడు. ఇదే సమయంలో అక్కడే కొందరు తాగుతుండడంతో వారికి సిట్టింగ్ రూంమ్ ఏర్పాటు చేసి లోపల సకల సౌకర్యాలు కల్పించాడు. రెండు చేతుల ఆర్థించడం ప్రారంభించాడు. వ్యాపారం జోరుగా నడుస్తుండడంతో పోలీసులను మచ్చిక చేసుకుని తన వ్యాపారానికి అడ్డు ఎవరు చెప్పకపోవడంతో 24 గంటల పాటు కొనసాగిస్తున్నాడు......... విద్యార్థినిల మైనార్టీ గురుకుల హాస్టల్ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీ బాలికల కోసం మైనార్టీ గురుకుల హాస్టల్ ను బైరాగి గూడ లో ఏర్పాటు చేసి, సకల సౌకర్యాలతో ఈ భవనాన్ని నిర్మించింది. ఈ హాస్టల్లో పేద ప్రాంతాలకు చెందిన మైనర్ తోపాటు మేజర్ విద్యార్థినీలు ఉంటూ విద్యాభ్యాసం



పొందుతున్నారు. ఇలాంటి పవిత్ర స్థలం పక్కనే బెల్ట్ షాప్ కొనసాగించడంపై విద్యావేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రాత్రి సమయంలో చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన యువకులు పెద్దల కు మద్యం దొరుకుతుండడంతో . అక్కడే మద్యం సేవిస్తూ నానా హడావిడి సృష్టిస్తున్నారు. పక్కనే విద్యార్థినిల హాస్టల్ ఉండడంతో ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా అలజడి చెలరేగుతదని తెలిసిన పట్టించుకోకపోవడం గమనార్హం. అన్ని శాఖలకు వారం వారం మామూలు. బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న నిర్వాహకుడు ప్రతివారం మామూలు చెల్లిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీసులతోపాటు స్థానికంగా అడ్డు చెప్పే వారికి వారం వారం డబ్బు పంపిస్తుండడంతో వారు ఎలాంటి ఫిర్యాదులు కానీ చర్యలు కానీ తీసుకోవడం లేదని స్థానికుల గుసగుసలాడుతున్నారు. ఈ విషయంలో పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది అని స్థానికులు కోరుతున్నారు.

# బీసీసీ అధ్యక్ష ఎంపీకలో బంధు ప్రీతి?

***మొదటిపేజీ తరువాయి...*** ప్రభుత్వంలోనే ఓ కీలక అధినేత బంధువుకు డీసీసీ పీఠం కట్టబెడుతున్నారనే ప్రచారం పార్టీలో జోరుగా సాగుతోంది. ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు సదరు వ్యక్తిని గోల్కొండ హోటల్‌కు తీసుకుని వెళ్లి పరిశీలకులతో పరిచయం చేయించినట్లు ప్రచారం జరుగుతోంది. గోల్కొండ హోటల్లో పర్సనల్‌గా లాబియింగ్ చేయడంపై పార్టీ క్యాడర్ నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హై కమాండ్ ఆదేశాలకు విరుద్ధంగా సదరు వ్యక్తి పరిశీలకులను కలవడం పార్టీ అదేశాలను ఉల్లంగించినట్లేనని, కమశిక్షణ రాహిత్యానికి పాల్పడినట్లేనని పేర్కొంటున్నారు. ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలను పార్టీ నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పార్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా డీసీసీ ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ వ్యక్తమవుతోంది. అధ్యక్ష పదవికి కనీసం ఐదేళ్ల పాటు నిరంతరంగా పార్టీలో క్రమశిక్షణతో పనిచేసి ఉండాలని, అలా లేని వారిని ఏఐసీసీ పరిశీలకులే తొలగిస్తారని ఏఐసీసీ మార్గదర్శకాలు రూపొందించింది. అలాగే పార్టీ ప్రజా ప్రతినిధుల సమీప బంధువులకు అవకాశం లేదని పేర్కొన్నారు. ఏఐసీసీ మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్థుడైన అభ్యర్థికి డీసీసీ పగ్గాలు అప్పగించాలంటున్నారు.

రంగారెడ్డి జిల్లాలో 8 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 2023లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు అభ్యర్థులు మాత్రమే విజయం సాధించారు. రంగారెడ్డి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలైన ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్, కల్వకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. మిగతా ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలైన ఎల్బీనగర్, మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్ల అసెంబ్లీ స్థానాలు బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. చేవెళ్ల పార్లమెంట్ స్థానాని కూడా బీజేపీ దక్కించుకుంది. డీసీసీ అధ్యక్షుడి సొంత నియోజకవర్గం మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమి చెందారు. ఇక స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి. పార్టీలో అభ్యర్థులను గెలుపించుకోవాల్సి ఉంది. ప్రస్తుతం జిల్లాలో బలమైన నేత, అందరిని కలుపుకుని పోయే వ్యక్తి డీసీసీగా అవసరం కానున్నారు. స్థానికేతరుడికి డీసీసీ పీఠం అప్పగిస్తే... కేడర్ సహకరిస్తుందా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. స్థానికేతడు డీసీసీ అధ్యక్షుడి పీఠం దక్కనుందనే విషయం ఇప్పటికే పార్టీలో కోడై కూస్తుంది. దీంతో స్థానికేతరుడికి డీసీసీ పగ్గాలు అప్పగించొద్దంటూ సీనియర్ నేతలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే 15 మంది తిరుగు బాహుట ఎగరవేశారు. నాన్‌లోకల్ వ్యక్తిని అధ్యక్ష పీఠంపై కూర్చోబెట్టొద్దంటూ ఏఐసీసీకి ఫిర్యాదు చేశారు.

**రాజిరెడ్డిపై వ్యతిరేకత..?**

జిల్లాలో కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నిక రసవత్తరంగా మారింది. ఈ పదవికి గట్టి పోటీ ఏర్పడింది. జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి సుమారు 45 మంది అశావహులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో నాగోల్ నుంచి పోటీ చేసి ఓటమి చెందిన రాజిరెడ్డి పేరు దాదాపు ఖరారైనట్లు విశ్వనీయంగా తెలిసింది. ఈ పీఠానికి పోటీ పడిన మెజార్టీ నేతలు రాజిరెడ్డిని వ్యతిరేకిస్తున్నారు. రాజిరెడ్డికి జిల్లాలోని స్థానిక కాంగ్రెస్ కేడర్‌తో ఎలాంటి సంబంధం లేదని, ఆయనది వరంగల్ జిల్లా, జనగాం అసెంబ్లీ నియోజకవర్గం, చెరియాల్ మండలం, వీరన్నపేపట గ్రామానికి చెందిన వ్యక్తి అని, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆయన దరఖాస్తు చేసుకున్నాడని, దరఖాస్తుకు అనుర్వుడిగా ప్రకటించాలని పార్టీ నేతలు సంతకాలతో ఏఐసీసీకి సమర్పించారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కొందుర్గు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25): ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని షాద్‌నగర్‌లోని విజయ కార్డియాక్ ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చందులాల్ రాథోడ్ కోరారు. శనివారం మండల పరిధిలోని ఉమ్మెంత్యాలలో తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందులాల్ రాథోడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తమ ఆర్థిక స్థోమత అంతంత మాత్రంగా ఉంటుండడంతో చాలా మంది ఆరోగ్య సమస్యలు ఉన్నా పెద్ద ఆసుత్రుల్లో చూయించుకునేందుకు వెనుకడుగు వేస్తుంటారని, అలాంటి వారి కోసం తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రతి వారం ఒక గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు.

వైద్య శిబిరంలో 256 మందికి బీపి, షుగర్ పరీక్షలు, 60 మందికి ఈసీజీ పరీక్షలు నిర్వహించగా, 10 మందికి గుండె సంబంధ సమస్యలు ఉన్నట్లు తేలిందని, అవసరమైన వారికి మందులను అందజేసినట్లు తెలిపారు. శిబిరంలో ఆసుపత్రి వైద్యులు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.




## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేయడం హర్షనీయం: రాజు గొల్లూరి

మహేశ్వరం,మేజర్ న్యూస్ ( అక్టోబరు 25):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేయడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రాజు గొల్లూరి పేర్కొన్నారు. పంచాయితిరాజ్ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు సంతకం చేసి, కేబినెట్ లో ఆమోదింపజేసి ఆర్డినెన్స్ బిల్లును గవర్నర్ జిష్ణుదేవ్ వద్దకు పంపించడం శుభపరిణామమని అన్నారు. గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలకు మించి ఉన్న బడుగు, బలహీన వర్గాల అభ్యర్థులు పోటీ చేసేందుకు వీలుంటుందని వ్యాఖ్యానించారు. 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణ పై అవగాహన కల్పించేందుకు స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్ల నిబంధనలను అమల్లోకి తెచ్చిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2018లో పంచాయితీరాజ్ చట్టం సవరణలో ఇద్దరు పిల్లల నిబంధనను కెసిఆర్ ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిబంధనను ఎత్తివేసే యోచన చేయడం అభినందనీయమని, ఈ సందర్భంగా కాంగ్రెస్ సర్కార్‌కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజు గొల్లూరి ధన్యవాదాలు తెలిపారు.

## డ్రైనేజ్, రహదారి సమస్యలపై

# కమిషనర్ సరస్వతి పర్యటన

- "గుర్రం గూడ ప్రాంతంలో పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి పర్యటించుట"
- "ప్రజల వినతులను ఆలకించిన కార్పొరేషన్ అధికారులు తక్షణ చర్యల భరోసా.."
- "త్వరిత చర్యలకు భరోసా ఇచ్చిన బి ఎం సి సరస్వతి"






**గుర్రం గూడ పలు ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ సరస్వతి.**

బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25):

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రం గూడ ప్రాంతంలోని టీచర్స్ కాలనీ, సౌభాగ్యలక్ష్మి కాలనీ, బృందావన్ కాలనీ, గుర్రం గూడ ఓల్డ్ విలేజ్ ప్రాంతాల్లో డ్రైనేజ్ లీకేజీలు, రహదారి దెబ్బతినడం వంటి సమస్యలను కమిషనర్ సరస్వతి శనివారం స్వయంగా పరిశీలించారు.ప్రజల వినతులను ఆలకించిన కమిషనర్ సరస్వతి.. తక్షణ చర్యలకు భరోసా ఇచ్చారు. ఆ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ లీకేజీలు, రహదారి దెబ్బతినడం, నీటి నిల్వలు వంటి సమస్యలను కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజల సమస్యలను వివరించడానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు జక్కడు విష్ణువర్ధన్ రెడ్డి, గడ్డం లింగారెడ్డి, పుట్టగల భాస్కర్, ఐలమ్మ, లక్ష్మీనరసింహ తదితరులు, కాలనీ అధ్యక్షులు పరిశీలనలో ఉన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ కి ప్రజల తరఫున వినతి పత్రం అందజేసి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కమిషనర్ సరస్వతి సమస్యలను సీరియస్‌గా పరిగణించి త్వరలోనే పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. 6వ, 7వ డివిజన్లలోని పలు వీధులను పర్యవేక్షించి స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ హరీష్, కాంగ్రెస్ పార్టీ గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు జక్కడు విష్ణువర్ధన్ రెడ్డి, గడ్డం లింగారెడ్డి, పుట్టగల భాస్కర్, ఐలమ్మ, లక్ష్మీనరసింహ, కాలనీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.ప్రజల తరఫున నాయకులు కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని కమిషనర్ భరోసా ఇచ్చారు.

## ఎల్లకొండ శివాలయంలోని
# పురాతన జైన విగ్రహాలను పరిరక్షిస్తాం...



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25):** వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామంలోని శివ పార్వతుల దేవాలయంలో ఉన్న పురాతన జైన విగ్రహాలను పరిరక్షిస్తామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శనివారం ఆయన ఎల్లకొండ శివాలయాన్ని సందర్శించి శివ పార్వతుల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో ఉన్న వందల ఏళ్ల నాటి జైన విగ్రహాలను పరిశీలించిన అనంతరం ఆయన గ్రామస్థులతో మాట్లాడుతూ..ఎంతో ప్రాముఖ్యత ఉన్న జైన విగ్రహాలు పూజకు నోచుకోకుండా ఉండిపోవడం బాధాకరమని అన్నారు. గ్రామంలో జైన మతస్థులు లేకపోవడం,ఆ విగ్రహాలకు పూజ విధానాలు జైన్ల పద్ధతి లో ఉంటాయన్నారు. అందువల్ల ఆ విగ్రహాల ప్రాముఖ్యతను అందరికి తెలిసేలా జైన మతస్థులు ఉన్న చోటికి లేదా హైద్రాబాద్ కు తరలిస్తే బాగుంటుందని, జైన మతస్థులు ఉండే చోట ఆ విగ్రహాలు ఉంటె వారి పద్ధతి ప్రకారం ప్రక్షాళన చేసి పూజలు నిర్వహిస్తారని, అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఇందుకు గ్రామ పెద్దలు స్పందిస్తూ అతి పురాతన దేవాలయము అయినందున విగ్రహాలను తరలించరాదని కలెక్టర్ ను కోరారు. చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య



మాట్లాడుతూ..... గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు జైన్ విగ్రహాల నిర్వహణకు కృషి చేయాలని కల్లెక్టర్ ను కోరారు. అనంతరము గ్రామ పరిసరాల్లో ఉన్న పురాతన దేవాలయాన్ని, మరియు ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఉన్న జైన్ మతస్థుల విగ్రహాలను పరిశీలించారు. ఈ కార్యక్రమమలో ఏం పి డి ఓ అనురాధ , తహసిల్దార్ బుచ్చయ్య, ఆలయ చైర్మెన్ పటోళ్ళ భరత్ రెడ్డి, గ్రామ ప్రజలు, తదితరలు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు - నవంబర్ 4న

- యువత ప్రతిభ వెలికితీతకు వేదికగా మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా పోటీలు
- జిల్లా యువజన మరియు క్రీడల అధికారి దామోదర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్, 25):** యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం, కళలు, క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా యువజన ఉత్సవాలకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను నవంబర్ 4న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్నారు.

15 నుంచి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీ,యువకులు ఈ పోటీలకు అర్హులు. పాల్గొనదలచిన వారు నవంబర్ 3వ తేదీ లోగా కలెక్టరేట్ రెండవ అంతస్తులోని ఎస్-8 జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయంలో వ్యక్తిగతంగా లేదా dysomedchal@gmail.com మెయిల్ ద్వారా, వాట్సాప్ 7660919518 నంబర్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.

జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుంది. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వారిని జాతీయ స్థాయిలో జరిగే యువజన ఉత్సవాలకు ఎంపిక చేస్తారు. జాతీయ స్థాయి వేడుకలు వచ్చే ఏడాది జనవరి 10 నుండి 12 వరకు నిర్వహించనున్నారు.

పోటీలు వివిధ విభాగాల్లో నిర్వహించబడనున్నాయి. వీటిలో జానపద నృత్య బృందం (లైవ్ మ్యూజిక్), జానపద పాటల బృందం, కవిత్వం (హిందీ, ఇంగ్లీష్, తెలుగు), వ్యాసరచన, పెయింటింగ్, ఉపన్యాసం (హిందీ, ఇంగ్లీష్) మరియు ఇన్నొవేషన్ ట్రాక్ (ఎగ్జిబిషన్ ఆఫ్ సైన్స్ మేళా) వంటి విభాగాలు ఉన్నాయి. పెయింటింగ్ పోటీలను ఏ-3 సైజులో 90 నిమిషాల వ్యవధిలో పూర్తి చేయాల్సి ఉంటుంది. చిత్రానికి సంబంధించిన శీర్షిక 30 పదాలను మించకూడదు. వ్యాసరచనలో 1,000 పదాలు 60 నిమిషాల వ్యవధిలో రాయాలి. ఉపన్యాసం విభాగంలో ఎంపిక చేసిన అంశంపై



గరిష్టంగా 7 నిమిషాలు మాత్రమే మాట్లాడాలి. ఈ సందర్భంగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి వై. దామోదర రెడ్డి మాట్లాడుతూ, యువత తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఇది గొప్ప అవకాశం అని తెలిపారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాకు చెందిన ప్రతి యువకుడు ఈ ఉత్సవాల్లో చురుకుగా పాల్గొని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# విదేశీ ప్లేస్‌మెంట్లకు దరఖాస్తుల ఆహ్వానం

- జర్మనీలో నర్సింగ్ చదువుతో పాటు ఉద్యోగ హామీ
- నెలకు రూ.3 లక్షల వరకు జీతం

: జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధిక



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్,25):** విదేశాల్లో ఉపాధి అవకాశాలను పొందదలచిన నైపుణ్యంతో కూడిన యువతకు శుభవార్త. తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (TOMCOM) అర్హత కలిగిన అభ్యర్థులను విదేశీ ప్లేస్‌మెంట్ల కోసం ఎంపిక చేస్తోందని మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాధిక తెలిపారు. శనివారం ఆమె ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, ప్రస్తుతం జర్మనీలో ఆరోగ్య సంరక్షణ రంగంలో, ముఖ్యంగా నర్సింగ్ వృత్తిలో భారీ డిమాండ్ ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో టామ్‌కామ్ ద్వారా జర్మనీలో చదువుకోవడానికి, మూడు సంవత్సరాల ఇంటర్నేషనల్ నర్సింగ్ డిగ్రీ పొందే అవకాశాన్ని ప్రభుత్వం అందిస్తోందని వివరించారు.

రాధిక తెలిపిన వివరాల ప్రకారం.. ఎంపికైన అభ్యర్థులకు చదువుతో పాటు నెలకు రూ.1 లక్ష వరకు స్టైపెండ్ ఇవ్వబడుతుంది. కోర్సు పూర్తి చేసిన తర్వాత జర్మనీలో నెలకు రూ.2 నుండి రూ.3 లక్షల వరకు ఆకర్షణీయమైన జీతంతో నర్సింగ్ ఉద్యోగ హామీ కూడా ఉంటుంది.

ఈ అవకాశానికి కనీస అర్హతగా ఇంటర్మీడియట్‌లో కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అభ్యర్థుల వయస్సు 18 నుండి 28 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. ఎంపికైన వారిని జర్మనీకి పంపించే ముందు హైదరాబాద్‌లో తొమ్మిది నెలల జర్మన్ భాషా రెసిడెన్షియల్ శిక్షణ కూడా అందించనున్నారు.

మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు 6302292450, 9440051763 నంబర్లను సంప్రదించవచ్చు. అలాగే తమ రిజ్యూమ్‌ను tomcom.recruitmentmanager@gmail.comకు ఈ నెలలోగా పంపాలని సూచించారు. పూర్తి వివరాల కోసం telangana.gov.in వెబ్‌సైట్ లేదా యాప్‌ను సందర్శించవచ్చు.

# గౌడవెల్లిలో అక్రమ సెల్లార్ తవ్వకం

మొదటిపేజీ తరువాయి... కొన్ని రోజులుగా అక్రమంగా సెల్లార్ తవ్వకాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు ఫిర్యాదు చేశారు.

ఈ నేపథ్యంలో గుండ్ల పోచంపల్లి కమిషనర్ వెంకట గోపాల్ ఆదేశాల మేరకు గౌడవెల్లి వార్డ్ ఆఫీసర్ మహిపాల్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి శనివారం అక్కడికి వెళ్లి పరిశీలించారు. తవ్వకాల సమయంలో బయటపడ్డ మట్టిని టిప్పర్ల ద్వారా వేరే ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నట్లు గుర్తించిన అధికారులు, వెంటనే పనులను నిలిపివేశారు.

సంబంధిత కంపెనీకి ఎలాంటి అనుమతులు లేవని నిర్ధారించిన తర్వాత వారికి నోటీసులు జారీ చేయడంతో పాటు, ఎటువంటి అనుమతులు లేకుండా సెల్లార్ తవ్వకాలు చేపడుతున్న బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వార్డ్ ఆఫీసర్ మహిపాల్ రెడ్డి తెలిపారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని
# సద్వినియోగం చేసుకోవాలి

### సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 25):** పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తెలంగాణ మార్కెటింగ్ జేడీఏ మల్లేశం అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని నీటూర్ గేటు సమీపంలో ఉన్న విజయ్ కాటన్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ఈ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. కేంద్రం ప్రారంభంతో పత్తి రైతులకు సౌకర్యవంతమైన, నాణ్యమైన కొనుగోళ్లు జరుగుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, వ్యవసాయ జిల్లా అధికారి రాజరత్నం, కొడంగల్ ఏడీఏ శంకర్‌రాథోడ్, ఏవో లావణ్య, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, పీఏసీఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు కటకం శివకుమార్‌గుప్త, అంబయ్యగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆసిఫ్‌ఖాన్, ఏఎంసీ కార్యదర్శి శ్రీనివాస్, దత్తు, కాటన్ మిల్లు యజమాని వినోద్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

# సామాజిక సేవ, నాయకత్వం స్ఫూర్తిదాయకం

- టిపిసిసి ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్
- తూముకుంట మాజీ సర్పంచ్

### ఎద్దు నాగేష్ జన్మదిన వేడుకలు ఘనంగా..



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్, 25):** మేడ్చల్ జిల్లా తూముకుంట మాజీ సర్పంచ్, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు ఎద్దు నాగేష్ యాదవ్ జన్మదిన వేడుకలు శనివారం బోడుప్పల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో టిపిసిసి ఉపాధ్యక్షుడు,మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని, నాగేష్ యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, ఎద్దు నాగేష్ యాదవ్ ప్రజల అభ్యున్నతికి, గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ మంచి ప్రజాభిమానాన్ని సంపాదించారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఆయన రాజకీయంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నాగేష్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్సాహభరిత వాతావరణంలో కేక్ కట్ చేసి, పరస్పర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ వేడుకలు ఆనందంగా కొనసాగాయి.

# ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

- నిఘా నీడలో కొందుర్గు
- కొందుర్గు మండలంలో 668 సీసీ కెమెరాల ఏర్పాటు
- ఎస్సై ఎల్ రవీందర్ నాయక్







సీసీ కెమెరాల పనితీరును పరిశీలిస్తున్న ఎస్సై రవీందర్ నాయక్.

**కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 25):** ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని ఎస్సై ఎల్ రవీందర్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కొందుర్గు మండలంలోని 22 గ్రామ పంచాయితీలలో, ప్రతి గ్రామంలో రెండు సీసీ కెమెరాల చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని, మండల కేంద్రంలోని ముఖ్య చౌరస్థాలో 4 సీసీ కెమెరాలు, ఉమ్మెంత్యాల వెళ్లే దారిలో 4 సీసీ కెమెరాలు, జీఎం పటేల్, పరివార్ దాబా సమీపంలో 4 సీసీ కెమెరాలు, ముత్తూట్ ఫైనాన్స్ వద్ద 2సీసీ కెమెరాలు, నవాబ్‌పేట్ వెళ్లే దారిలో 4 సీసీ కెమెరాలు, ఉన్నత పాఠశాల సమీపంలో 2 సీసీ కెమెరాలు, షాద్‌నగర్‌కు వెళ్లే దారిలో 4 సీసీ కెమెరాలు, గురుకుల పాఠశాల సమీపంలో 2 సీసీ కెమెరాలు, బాలాజీ ఫంక్షన్ హాల్ వద్ద 2 సీసీ కెమెరాలు, బస్టాండ్ ఆవరణలో 2 సీసీ కెమెరాలు, మండల కేంద్రంలోని ముఖ్య చౌరస్థాలో ఒక లక్ష రూపాయల విలువైన నైట్ విజన్ కెమెరాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే రాంచంద్రాపూర్, శ్రీరంగాపూర్ చౌరస్థాల్లో 4 సీసీ కెమెరాల చొప్పున మొత్తం 8 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, దాతల సహకారంతో అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మండలంలోని అన్ని దేవాలయాలు, మసీదులు, చర్చీల వద్ద మొత్తం 71 కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై వివరించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన 63 సీసీ కెమెరాలను ఈ నెల 16వ తేదీన పోలీస్ స్టేషన్‌లో శంషాబాద్ డీసీసీ రాజేష్ ప్రారంభించారని, వీటితో కొందుర్గు మండలంలో 668కెమెరాలు కొందుర్గు మండలంలోని 22 గ్రామ పంచాయితీల్లో ప్రస్తుతం పనిచేస్తున్నాయని, వీటి కోసం దాదాపు 4.50లక్షలు ఖర్చు అయ్యాయని తెలిపారు. కొన్ని గ్రామాల్లో సోలార్ సీసీ కెమరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆక్టు-2013 ప్రకారం ప్రతి దుకాణ యాజమానులు, వ్యాపార సంస్థల నిర్వాహకులు, హోటళ్ల నిర్వాహకులు, పెట్రోల్ బంకులు నిర్వాహకులు, ఫంక్షన్ హాల్ల నిర్వాహకులు తప్పని సరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా ఏవైనా నేరాలు జరిగిన వెంబడే, నిందితులను గుర్తించేందుకు అవకాశం ఉంటుందని, రైతులు తమ పోలాల్లోని పశువుల కొట్టాల వద్ద సీసీ కెమోరాలను ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా పశువులు దొంగతనాలను అరికట్టవచ్చునని సూచించారు.

సోలార్ సీసీ కెమెరాల్లో వివరాలు ఒక వారం వరకు ఉంటాయని, మిగితా కెమెరాల్లో ఒక నెల రోజుల వివరాలు ఉంటాయని, నైట్ విజన్ కెమెరాలో 6 నెలల వివరాలు అందుబాటులో ఉంటాయని, మండలంలోని అన్ని కెమెరాలను పోలీస్‌స్టేషన్‌కు అనుసంధానం చేసినట్లు ఎస్సై వివరించారు. గ్రామాల్లోని కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేందుకు కాలనీవాసులు, దాతలు ముందుకు రావాలని కోరారు.

# గ్రామానికి వెళ్ళే నక్షబాటను సర్వేచేయించాలి

- ఆర్డీవోకు వినతిపత్రం అందించిన బాచుపల్లి గ్రామస్తులు



**కందుకూరు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 25):** మండలంలోని బాచుపల్లి గ్రామానికి వెళ్లే నక్షబాటను సర్వే చేయించాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి గ్రామస్తులు వినతిపత్రం అందించారు. శనివారం ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తూ కొత్తగూడ నుండి వయా పెరుగూడ మీదుగా బాచుపల్లికి వెళ్ళే మార్గంలో మద్దుల లక్ష్మారెడ్డి పౌల్ట్రీఫాం వద్ద కబ్జాకు గురైనా నక్షబాటను సర్వే చేయించాలని కోరారు. దీనితో పాటు మా గ్రామానికి బీటీ రోడ్డు కూడా మంజూరు అయిందని ఆర్డీవోకు వివరించారు. నక్షబాట ఎన్ని సర్వేనంబర్ల నుండి వెళ్ళేందో ఏడి సర్వేర్ ద్వారా సర్వేచేయించి నక్షబాటను గుర్తిస్తామని ఆర్డీవో హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. అంతకు తహసీల్దార్ వినతిపత్రం అందించామని ఆయన స్పందిస్తూ ఆర్ఐ, ప్రభుత్వ సర్వేయర్ ద్వారా నక్షబాటను తీసి సమస్యను పరిష్కాస్తామని తెలిపారని వారు తెలిపారు.

కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుండాల సురేష్, నాయకులు కొంతం అంజిరెడ్డి, మద్దెల శ్రీశైలం, ఎగిరిశెట్టి నరేష్, ఎగిరిశెట్టి రాజు, శేఖర్ గుప్తా, కృష్ణ యాదవ్, మద్దెల రమేష్, రవి,అశోక్, పెద్దిగాని చెన్నయ్య, ఆనేగౌని యాదగిరి గౌడ్, కొంతం మధుసూధన్‌రెడ్డి, ఎగిరిశెట్టి అనంత్, ఇటమోని వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణకు జనాన్ని జాగృతం చేయడం జనంబాట

- తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి



**కందుకూరు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 25):** సామాజిక తెలంగాణ లక్ష్యంగా జనాన్ని జాగృతం చేయడం కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 'జనం బాట' పట్టారని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. శనివారం మొదటి రోజు "జాగృతి జనం బాట" నిజామబాద్‌లో జరిగిన కార్యక్రమంలో పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా కప్పాటి మాట్లాడుతూ..

ఉద్యమకారులకు ఊపిరిగా, బడుగులకు బాసటగా, ఆదివాసులకు అండగా, నిరుద్యోగులకు మద్దతుగా, సామాజికన్యాయమే లక్ష్యంగా జనం బాట కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడం కోసం తలపెట్టిన జనంబాటలో మేదావులతో సమాలోచనలు చేస్తూ, ప్రజలతో మమేకమవుతూ జన ం బాట కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల శ్రీనివాస్, కార్యదర్శి అర్చన సేన్‌పతి, మైనార్టీ అధ్యక్షుడు ముస్తాఫా, రామ్‌కోటి, బండారి లావణ్య గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ వర్ష, జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్య బాలాజీ, ఉదయ్, ఉండెల బాబురావు, విద్యార్థి విభాగం రాము యాదవ్, నీవన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## పాషా నరహరి వర్ధంతిని జయప్రదం చేయాలి

- సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్



**కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 25):** మతోన్మాదులు,భూస్వాముల చేతుల్లో దారుణహత్యకు గురైనా కామ్రేడ్ పాషా నరహరి వర్ధంతిని జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ... పాషా నరహరి 36వ వర్ధంతి పురస్కరించుకుని నేడు ఇబ్రాహిం పట్నం పట్టణ కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో సభ నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అమరులైన పాషా నరహరి పేదలపక్షాన చేసిన ప్రజా పోరాటాలు నేటికి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా గుర్తిండి పోయాయని గుర్తు చేశారు. ఎన్నో పోరాటాలు చేసి పోరాట స్ఫూర్తి కనభరిచిన నాయకుల వర్ధంతిని విజయ వంతం చేయడానికి భారీ తరలిరావాలని బాల్‌రాజ్ కోరారు.

# వైద్యులు కనిపించే దేవుళ్లు

– ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మహేందర్‌రెడ్డి

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 25):** వైద్యులు కనిపించే దేవుళ్లాలని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. చేవెళ్లలోని డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలలో 3రోజుల పాటు జరిగిన అధ్యాయ 2025 ముగింపు కార్యక్రమాలు శనివారం ముగిశాయి. ఈ వేడుకల్లో వైద్య కళాశాల చైర్మెన్, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. వైద్యులు కనిపించే దేవుళ్లు అని, కరోనా లాంటి మహమ్మారితో పాటు అనేక వ్యాధులు సాంకేతిక యుగంలో మానవాళిని భయపెట్టి వైద్య రంగానికి సవాళ్లు విసురుతున్నాయన్నారు. వైద్యుడు ఎప్పుడూ పరిశోధకుడే అన్న విషయం గుర్తుంచుకుని పేదలకు మంచి వైద్యాన్ని అందించాలని సూచించారు. అనంతరం ప్రతిభను చాటిన వైద్య విద్యార్థులు, క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జోయారాణి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ మాసన్నగారి మాణిక్యరెడ్డి, వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



విద్యార్థులతో పట్నం మహేందర్‌రెడ్డి

## నేడు ఇబ్రహీంపట్నంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

- సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య



**మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25) :** నేడు ఇబ్రహీంపట్నంలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగే కామ్రేడ్ మహబూబ్ పాషా, నరహరి ల 36వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య శనివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి సభకు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిధిగా హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఈ వర్ధంతి సభకు మండలంలోని పార్టీ శ్రేణులు, పేద ప్రజలు, అభిమానులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# విద్యార్థులు మంచి మార్గంలో నడవాలి...

- విద్యార్థి దశ నుండే చట్టాల గురించి తెలుసుకోవాలి
- డీఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు..
- విద్యార్థులు లక్ష్యం ఎంచుకుని చదవాలి ఉన్నత స్థాయికి ఎదగాలి..
- జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప...



న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీఎల్ ఎస్ ఏ సెక్రటరీ,సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు.

**పరిగి.మేజర్ న్యూస్ (అక్టోబర్ 25):** విద్యార్థులు మంచి మార్గంలో నడవాలని విద్యార్థి స్థాయి నుండే చట్టాల గురించి తెలుసుకోవాలని డీఎల్ఎస్ఏ (జిల్లా న్యాధికార సేవా సంస్థ) సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పరిగి పట్టణంలోని మహాత్మా జ్యోతి బా పూలే రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో " అంకిత స్వచ్ఛంద సంస్థ " ఆధ్వర్యంలో విద్యార్థులకు " న్యాయ అవగాహన సదస్సు" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... విద్యార్థులు విద్యపై దృష్టి పెట్టీ మంచిగా చదువుకోవాలన్నారు. విద్య అనేది హక్కు అన్నారు. విద్యాహక్కు చట్టం ద్వారా విద్యను అభ్యసించాలని పేర్కొన్నారు. పసి పిల్లలను చదివించాలని, 18 సంవత్సరాల లోపు పిల్లలు చదువుకోవాలని ఆయన సూచించారు.

బాల కార్మికులను పనిలో పెట్టుకున్నట్లైతే వారిపై చట్టారీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. బాల్యవివాహాల చట్టం గురించి వివరిస్తూ బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లి చేయాలని చట్టం చెబుతుందని అందుకు అనుగుణంగానే నడుచుకోవాలని తెలిపా రు. ఎక్కడైనా బాల్యవివాహా లు జరిగినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాల న్నారు. స్కూల్, కాలేజ్ లలో ర్యాగింగ్ చేయడం కూడా నేరమని తెలిపారు. మాదక ద్రవ్యాలకు, డ్రగ్స్, మద్యపానం వంటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప మాట్లాడుతూ..... విద్యార్థులు ఒక లక్ష్యం ఎంచుకుని ముందు కు నడవాలని ఆ దిశగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు సూచించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని వారి కష్టాన్ని గుర్తు చేసుకుని మంచి మార్గంలో ముందుకు సాగాలన్నారు. పై చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.

కార్యక్రమం ఏర్పాటు చేసిన అంకిత స్వచ్ఛంద సంస్థ ను అభినదించారు. అనంతరం రెసిడెన్షియల్ లో ఇంటర్, మొదటి సంవత్సరం, పదవ తరగతి లో టాప్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు మెమెంటో, మెడల్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎస్సై మోహన్ కృష్ణ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేంద్ర యాదవ్, లీగల్ ఎయిడ్ అడ్వకెట్లు వెంకటేష్, రాములు, గౌస్ పాషా, శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్ శాలిని, అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, న్యాయవాదులు వెంకటేష్, శివారెడ్డి, వేణుగోపాల్, సంస్థ ప్రతినిథులు శ్రీనివాస్ , సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప.


న్యాయ అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులు.



టాప్ ర్యాంక్ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న జడ్జిలు.

## టెన్నిస్ వాలీబాల్ జాతీయ స్థాయికి

# శామీర్‌పేట్ క్రీడాకారులు ఎంపిక



### తెలంగాణ తరపున నవంబర్ 14 నుండి 16 వరకు న్యూఢిల్లీలో పోటీలు

**శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 25):**

ఉమ్మడి శామీర్‌పేట్ మండల ప్రాంతానికి చెందిన క్రీడాకారులు టెన్నిస్ వాలీబాల్ క్రీడలో తమ ప్రతిభను చాటారు. శనివారం హైకోర్ట్ కాలనీ కమ్యూనిటీ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎంపికల్లో అద్భుత ప్రదర్శన కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని రాష్ట్ర టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి శివశంకర ప్రసాద్ తెలిపారు.సీనియర్ పురుషుల విభాగంలో ఉమ్మడి శామీర్‌పేట్ మండలంలోని జగన్‌గూడకు చెందిన ప్రశాంత్, కొల్తూర్‌కు చెందిన రాము, మహిళల విభాగంలో అక్షిత, శ్రావణిలు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ క్రీడాకారులు నవంబర్ 14 నుండి 16 వరకు న్యూఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి టెన్నిస్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.
రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయ వేదికపై అడుగుపెడుతున్న ఈ క్రీడాకారులకు స్థానిక క్రీడాభిమానులు అభినందనలు తెలుపుతున్నారు.



## రైస్ మిల్లర్లు ఈ నెల 30 తేదీలోగా బ్యాంకు గ్యారంటీలను అందజేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ వెల్లడి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25):** రైస్ మిల్లర్లు అక్టోబర్ 30లోపు బ్యాంకు గ్యారంటీలను అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు.శనివారం కలెక్టరేట్‌లోని ఆయా ఛాంబర్‌లో బ్యాంకు గ్యారంటీలు, అగ్రిమెంట్లు, ఖరీఫ్‌కు సంబంధించిన సీఎంఆర్ తదితర అంశాలపై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైస్ మిల్లర్లు అందరూ 100 శాతం బ్యాంకు గ్యారంటీలతో పాటు అగ్రిమెంట్లను అందజేయాలన్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఖరీఫ్ సీజన్ సీఎంఆర్‌ను నవంబర్ 12 లోపు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో లక్ష 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యము వస్తుందని అంచనాలతో మిల్లర్లు సిద్ధంగా ఉండాలని అందుకు అనుగుణంగా ఏర్పాటు సమకూర్చుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్ జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బాలేశ్వర్ గుప్త, శ్రీధర్ రెడ్డి రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లు, పౌరసరఫరాల అధికారులు పాల్గొన్నారు.



## ప్రజల రక్షణ కొరకే పోలీసులు..

- విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి..
- ఎస్సై భరత్ కుమార్ రెడ్డి



విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై భరత్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం కేశవరెడ్డి పాఠశాల విద్యార్థులకు చెన్గోముల్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ పై పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. ఫిర్యాదులు, ఎఫ్.ఐ.ఆర్,రికార్డులు గదుల (సెల్ ) నిర్వహణ,గన్స్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. నేరాలు,సెక్షన్లు న్యాయ సలహాలు మునుముందు పెద్ద తరగతులను అర్థమయ్యే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు ర్యాగింగ్లు గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశనుండే క్రమశిక్షణ పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలని సూచించారు. ఫోన్లు, బైక్ రైడింగ్ లకు దూరంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా ఆన్లైన్ మోసాల పట్ల అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. నేర రహిత సమాజానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మక్తలో ఘనంగా సదర్ సయ్యాట వేడుకలు



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(అక్టోబర్, 25):** చౌదరిగూడ మక్తలో నాయకులు కొత్త బాలు యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సయ్యాట వేడుకలను శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడుఈటెల రాజేందర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్ చార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడుతూ యాదవ సంస్కృతికి సదర్ పండుగ చిహ్నమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలకొండ మాజీ సర్పంచ్ సోదరి, ఎంపిఓ వినోదకు ఘనంగా వీడ్కోలు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 25): ఆమనగల్లు మండల పంచాయతి అధికారిణిగా సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్న మాడ్గుల మండలం కలకొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డి సోదరి మద్ది వినోదకు శనివారం హైద్రాబాద్‌లోని అంతేరా హోటల్‌లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా పంచాయతి అధికారి సురేష్‌మోహన్, జిల్లాలోని వివిధ మండలాల పంచాయతిరాజ్‌శాఖ అధికారులు, ఉద్యోగులతో పాటు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి, కలకొండ మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు గౌర్రె రవీందర్‌రెడ్డి, కటుంబీకులు గౌర్రె రాజవర్ధన్‌రెడ్డి, గౌర్రె గోవర్ధన్‌రెడ్డి, శృతిలయకల్చరల్ అకాడమి చైర్మన్ దార్ల చిత్తరంజన్‌దాస్, జిహెచ్‌ఎం శంకర్ తదితరులు హాజరైనట్లు ఓంప్రకాష్‌రెడ్డి వివరించారు. ఈసందర్భంగా ఎంపిఓ వినోద, రంగారెడ్డి దంపతులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి ఎంపిఓగా ఆమె అందించిన సేవలను ఏఎమ్‌సి మాజీ చైర్మన్ కొనియాడినట్లు ఓంప్రకాష్‌రెడ్డి తెలిపారు.

# మాడ్గుల మండలంలోని 3 వైన్‌షాపులకు 82 దరకాస్తులు

- నేడు శంషాబాద్ మల్లికా కన్వెన్షన్‌లో జిల్లా కలెక్టర్ చేతులమీదుగా వైన్‌షాప్ టెండర్ల లక్కీ డ్రా
- టెండర్ దరకాస్తుదారులంతా ఉదయం 9గంటలకల్లా కన్వెన్షన్‌కు ఎంట్రీపాస్‌తో చేరుకోవాలి
- వివరాలు వెల్లడించిన ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్‌చౌహాన్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 25): ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల పరిధిలోని 17 మద్యం షాపులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన టెండర్లకుగాను మొత్తంగా 642 మంది దరకాస్తు చేసుకున్నట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్‌చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మాడ్గుల మండలంలో మూడు వైన్ షాపులు ఉండగా మాడ్గుల వైన్ షాప్‌కు 26, ఇర్విన్ వైన్‌షాప్‌కు 30, కొల్కులపల్లి వైన్‌షాప్‌కు 26 మంది దరకాస్తులు చేసుకోవడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఈ మేరకు శనివారం సి.ఐ బద్యానాథ్ చౌహాన్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గతనెల 26 నుండి ఈనెల 23వరకు వచ్చిన మద్యంషాప్ టెండర్లకు ఆదివారం శంషాబాద్ మల్లికా కన్వెన్షన్ హాల్‌లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా లక్కీ డ్రా తీయడం జరుగుతుందని తెలిపారు. టెండర్‌కు దరకాస్తు చేసుకున్నవారందరు తమకు అందజేసిన ఎంట్రీ పాస్‌తో ఉదయం 9గంటల కల్లా కన్వెన్షన్‌కు చేరుకోవాలని సి.ఐ బద్యానాథ్ చౌహాన్ కోరారు.




# మంచిరేవులలో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25)
నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో 9 .55 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్. శనివారం నార్సింగ్ మున్సిపల్ కమిషనర్ టి కృష్ణమోహన్ రెడ్డి తో కలిసి మంచిరేవుల గ్రీన్ ల్యాండ్స్‌లో 2.30 కోట్లతో అంతర్గత సిసి రోడ్లు, 65 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు వెడల్పు. గ్రీన్ ల్యాండ్స్‌లోని 2.10 కోట్లతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వీటితోపాటు 4.50 కోట్ల రూపాయల నిధులతో మల్టీపర్పస్ కమిటీ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశామని అన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, మాజీ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు కె .ఉషారాణి, లక్ష్మీ ప్రవళిక కిరణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లంకాల పాపిరెడ్డి, మైలారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (అక్టోబర్ 25 ): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయము సాధిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి 7 పోలింగ్ బూతుల బాధ్యతలు అప్పజెప్పారు. ఈ మేరకు శనివారం ఆయన నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులతో కలిసి పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,గూడూరు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,అమనగల్లు కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు మండ్లి రాములు, కాంగ్రెస్ నాయకులు గుర్రం కేశవులు, మా నయ్య,కాలే మల్లయ్య, భాస్కర్ రెడ్డి, శ్రీశైలం, విజయ్, శ్రీకాంత్, శేఖర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# క్రికెట్ గ్రౌండ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25)ః క్రికెట్ గ్రౌండ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని క్రికెట్‌గ్రౌండ్‌లో జరుగుతున్న పనులను ఆయన కాంట్రాక్టర్ అనిల్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ పనులన్ని తొందరగా పూర్తి చేయాలని టాయిలెట్స్, వాచ్‌మెన్ రూమ్, క్రికెట్ గ్రౌండ్‌కి గేటును నిర్మించాలని స్థానికులకు అందుబాటులోకి తెవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.రవికాంత్‌రెడ్డి, కే.శివరాంరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలు అధికారుల సమన్వయంతోనె అభివృద్ధి సాధ్యం: మున్సిపల్ కమిషనర్ శంకర్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25) :
పట్టణ ప్రజలు, అన్ని శాఖల ప్రభుత్వ అధికారుల సమన్వయంతోనె పట్టణ అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ కమిషనర్ శంకర్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆమనగల్లు, మాడ్గుల ప్రధాన రహదారి రోడ్డు వెడల్పు లో భాగంగా డివైడర్ పనులు ప్రారంభం కావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అందుకు అనుగుణంగా రహదారిపై కి ఇరువైపులా ఉన్న చిరు వ్యాపారులకు సంబంధించిన ఆక్రమణల తొలగింపు ప్రక్రియ చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ శంకర్ తెలిపారు. అదే విధంగా జాతీయ రహదారిపై ఉన్న ఆక్రమణలను చిరు వ్యాపారులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కమిషనర్ కోరారు. లేనియెడల పోలీస్ శాఖ,ట్రాఫిక్ పోలీసుల సహకారం తో తొలగించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆక్రమణల తొలగింపును ఉల్లంఘించే వ్యాపారులపై మునిసిపల్ చట్టం 2019 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ శంకర్ సూచించారు.

# ముద్విన్‌లో కాశీనాథ్‌రెడ్డికి ఎమ్మెల్యే ఘన నివాళి



కాశీనాథ్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 25):
కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామపంచాయతికి చెందిన కాశీనాథ్‌రెడ్డి ఇటీవలే మృతిచెందాడు. ఈమేరకు శనివారం ముద్విన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరై కాశీనాథ్‌రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అంతకుముందు కాన్గుబావితాండలో తుల్జాభవానీ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దేశంకోసం ప్రాణాలను అర్పించిన ధైర్యులు పోలీసులు

- పోలీస్ అమరవీరులను స్మరిస్తూ అరుంధతి పాఠశాల సైకిల్ ర్యాలీ
- అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు క్యాండిలతో నివాళి





**కీసర,మేజర్ న్యూస్, (అక్టోబర్ 25):** దేశంకోసం ప్రాణాలను అర్పించిన ధైర్యులు పోలీసులని కీసర సిఐ ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం పోలీస్ అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా కీసర అరుంధతి పాఠశాల విద్యార్థులతో పోలీసులు సైకిల్ ర్యాలీ నిర్వహించి కీసర ప్రధాన చౌరస్తలోని అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరులకు క్యాండిల్స్‌తో పోలీసులు, విద్యార్థులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా ఎస్సైలు నాగరాజ్, లక్ష్మణ్ లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న భారతదేశంలో 'పోలీస్ అమరవీరుల దినోత్సవం' (పోలీస్ సంస్మరణ దినోత్సవం) జరుపుకుంటారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలను అర్పించిన ధైర్యవంతులైన పోలీసు సిబ్బంది త్యాగాలను స్మరించుకోవడం జరుగుతుందన్నారు. ఈ రోజుకు ఒక చారిత్రక నేపథ్యం ఉందని. 1959 అక్టోబర్ 21న, లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో, భారీగా ఆయుధాలు ధరించిన చైనా సైనికులు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (CRPF) పెట్రోలింగ్ బృందంపై దాడి చేశారనిఈ ఊహించని దాడిలో, పది మంది భారతీయ పోలీసు సిబ్బంది తమ ప్రాణాలను కోల్పోయినట్లు తెలిపారు. ఈ వీర జవాన్ల ధైర్యం, త్యాగాలను గౌరవిస్తూ, 1962లో జరిగిన భారత పోలీస్ చీఫ్‌ల సమావేశంలో ప్రతి సంవత్సరం అక్టోబర్ 21ని పోలీసు సంస్మరణ దినోత్సవంగా పాటిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కీసర గ్రామస్తులు కర్రె గణేష్, మోహన్ లాల్ చౌదరి, అరుంధతి పాఠశాల ప్రిన్సిపల్ ప్రసన్న, ఉపాధ్యాయులు, పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



# క్రీడలతో ధైర్యం, దృఢనిశ్చయం పెరుగుతాయి

**: నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డి**





ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25) : విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, పోరాటస్ఫూర్తి పెంపొందించడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డి పేర్కొన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి దివ్యానగర్ నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం రెండు రోజుల వార్షిక క్రీడా పోటీలు యాన్యువల్ స్పోర్ట్స్ డే 2025లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా సమాన దృష్టి పెట్టాలని, ప్రతిభ కనబరచి కళాశాలకు పేరుతెచ్చేలా కృషి చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని తమ ప్రతిభను నిరూపించుకోవాలని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వం మాత్రమే కాదు, సమస్యలను ఎదుర్కొనే ధైర్యం, సానుకూల దృక్పథం ఏర్పడుతుందని అన్నారు. క్రీడలు కులమత భేదాలు లేకుండా స్నేహపూర్వక వాతావరణాన్ని, సమానత్వ భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా దేశ స్థాయిలో ప్రాతినిధ్యం వహించే అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు క్రమశిక్షణ కూడిన చదువుతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ఛైర్ పర్సన్ సంధ్యావళి కేతిరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ దివ్య నల్ల, నల్ల మల్లారెడ్డి ఫౌండేషన్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ స్నేహ నల్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎన్.వి రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రాజశేఖర్, ఆధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అందెల శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శించిన కేంద్రమంత్రి

**"కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నివాళులు...అందెల ఆగమయ్యకు ఘనాభివందనం"**



అందెల ఆగమయ్య చిత్రపటానికి ఘన నివాళులర్పించిన కేంద్రమంత్రి.

**బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25):** రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్‌ఛార్జ్ అందెల శ్రీరాములు తండ్రి అందెల ఆగమయ్య ఇటీవల మృతిచెందిన విషయం తెలిసి కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి శనివారం శ్రీరాములు నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆగమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీరాములు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్, అలాగే పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్పొరేషన్ బిజెపి సీనియర్ నేతలు పాల్గొని ఆగమయ్య కి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ప్రాంతీయ బిజెపి నాయకులు ఆగమయ్య సేవా నిబద్ధతను స్మరించుకున్నారు.

## పగిల్ల నర్సమ్మ కుటుంబానికి పది వేల ఆర్థిక సాయం అందించిన డాక్టర్ రాజునాయక్



**యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25):** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పగిల్ల నర్సమ్మ అనారోగ్యంతో శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్, డాక్టర్ వార్త్యావత్ రాజునాయక్ నర్సమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం నర్సమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, ధైర్యం చెప్పారు. తమకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని, సహాయ, సహకారాలు ఎల్లప్పుడు అందచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి చేయూతనందించిన బిఎన్ రెడ్డి ట్రస్ట్



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25): నందివనపర్తి గ్రామానికి చెందిన పగిల్ల నర్సమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. నర్సమ్మ కుటుంబ సభ్యులకు నేనున్నాను అంటూ బి ఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి 10,000 రూపాయలు అందించి అండగా ఉంటాన్నారు. ఇంటి పెద్దను కోల్పోయిన నర్సమ్మ కుటుంబ సభ్యులను ఓదారుస్తూ, నర్సమ్మ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. బి ఎన్ రెడ్డి ట్రస్ట్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఏ కష్టమొచ్చినా ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు, దిగాలు చెంద వద్దని, గుండె నిబ్బరం చేసుకోవాలని నర్సమ్మ కుటుంబ సభ్యులతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లుకు.. భూమి పూజతో ప్రారంభం

**"ప్రజల గృహసప్న సాకారం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం.. బాల్ నింగని జంగయ్య"**



**బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని 15వ డివిజన్, బాలాపూర్ పాత గ్రామంలో రెండో విడతగా ఐదు ఇళ్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా లబ్ధిదారుల్లో ఒకరైన పెద్దింటి కవితకి మంజూరైన ఇల్లు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు బాల్ నింగని జంగయ్య, మహేశ్వరం నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు క్యారగారి శ్రీధర్, నిరుడు శ్రీరాములు, 15వ డివిజన్ వార్డ్ ఆఫీసర్ రమేష్, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్ నింగని జంగయ్య మాట్లాడుతూ..ప్రజల గృహసప్నాలను సాకారం చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం. నిజమైన అర్హులైన నిరుపేదలకు స్వంత గృహం కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం, అని పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. లబ్ధిదారులు త్వరలో తమ ఇళ్లలో స్థిరపడేలా అన్ని అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నామని తెలిపారు. ఈకార్యక్రమం ఉత్సాహంగా సాగి, లబ్ధిదారులు ముఖ్యమంత్రి, నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.



# తెలంగాణ లేజిస్లేచర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా హైకోర్ట్ అడ్వకేట్ తులసి రాజ్ గోకుల్ నియామకం...

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25):** వికారాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన తులసి రాజ్ గోకుల్ నిజాం కాలేజీ నుండి గ్రాడ్యుయేషన్ ను మరియు పడాల రామిరెడ్డి లా కాలేజీలో లా కోర్స్‌ను పూర్తి చేశారు. గత 30 సంవత్సరాలుగా న్యాయవాదిగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులలో ప్రాక్టీస్ చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధమైన, శాసన వ్యవహారాలలో నిష్టాతుడుగా తులసి రాజ్ గోకుల్ గారు అందరికీ సుపరిచితులు.లేజిస్లచర్ స్టాండింగ్ కౌన్సిల్ గా బాధ్యతలను స్వీకరించిన తులసి రాజ్ గోకుల్ శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ను, శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా తులసి రాజ్ గోకుల్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మరియు లేజిస్లేటివ్ సెక్రటరీ డాక్టర్, వి. నరసింహా చార్యులు అభినందనలు తెలిపారు. హైకోర్టు న్యాయవాదిగా తులసి రాజ్ గోకుల్ గారి అనుభవం, సలహాలు లేజిస్లేటివ్ పాలనా వ్యవహారాలలో ఉపయోగపడుతాయని తెలిపారు.





సూర్య
www.suryaa.com



# పల్లెలకు విస్తరించిన సైబర్ నేరాలు

● సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ● చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన అవినాష్ మహంతి

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 25):** సైబర్ నేరాలు పల్లెలకు విస్తరించాయని సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి అన్నారు. శనివారం చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించి నూతనంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్, నూతన ఓలా స్కూటీలను ప్రారంభించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను, ఫిర్యాదులు, పెట్రోలింగ్, కేసుల చేదన, కోర్టు కేసులు, రౌడీ షీటర్స్‌పై నిఘా, మిస్టరీ కేసుల ఇన్వెస్టిగేషన్, నేరాల తగ్గింపుకు చేస్తున్న ప్రయత్నాలు తదితర వాటిని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ.... గతంలో సైబర్ నేరాలు పట్టణ ప్రాంతంలో మాత్రమే జరిగేవి, కానీ ప్రస్తుతం గ్రామాల్లో సైతం జరుగుతున్నాయన్నారు.

గత సంవత్సరం 13వేల కేసులు, రూ.780 కోట్లను సైబర్ నేరస్థులు కాజేశారని, ప్రస్తుతం ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన వచ్చిందని, డిజిటల్ అరెస్టులు కూడా తగ్గాయని తెలిపారు. ఈసంవత్సరం సైబర్ నేరాలు 25శాతం తగ్గుతాయని అంచనా వేశారు. డ్రగ్స్, గంజాయిపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. చేవెళ్ల ప్రాంతంలో 1000కిపైగా ఫాంహౌస్‌లు ఉన్నాయన్నారు. తరచూ ఫాంహౌస్‌లో ఈవెంట్లు జరగుతుంటాయని చెప్పారు. డ్రగ్స్, గంజాయిలపై ఎన్నో కేసులు పెట్టామన్నారు. గంజాయి, డ్రగ్స్ సప్లై దారులపై ప్రత్యేక నిఘా పెట్టామని వివరించారు. నేర పరిశోధన, రోడ్డు ప్రమాదాల నివారణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కెమెరాల పనితీరు పరిశీలించేందుకు సాంకేతిక పరమైన టీంను ఏర్పాటు చేశామని, మరమ్మత్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్‌ను స్థానిక ప్రజల సహకారంతో ఏర్పాటు చేశామన్నారు.

డీసీపీ, ఏసీపీ, సీఐలు, ఎస్సైలను, సిబ్బందిని ఆయన ప్రశం సించారు. ఈకార్య క్రమంలో రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్, అధనపు డీసీపీ కె.శ్రీనివాస్‌రావు, సీఐ భూపాల్ శ్రీధర్, డీఐ (సీఐ)జె.ఉపేందర్, ఎస్సైలు సంతోష్‌రెడ్డి, వనం శిరీష, తేజశ్రీ, బి.శిరీష తదితరులు ఉన్నారు.



కంట్రోల్ రూంను ప్రారంభిస్తున్న కమిషనర్ అవినాష్ మహంతి




సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న కమిషనర్



## కార్మికుడి కుటుంబానికి 5లక్షల నష్టపరిహారం

**జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25):** రాక్ సండ్ మినరల్స్ అనే కంపెనీలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి, కంపెనీ యాజమాన్యం 5లక్షల నష్టపరిహారం అందజేసింది. ఒరిస్సాకు చెందిన బికాస్ వంతు అనే యువకుడు, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మామిడిపల్లి గ్రామ పరిధిలో ఉన్న రాక్ సండ్ మినరల్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఐదు నెలల క్రితం బికాస్ వంతు ప్రమాదవశాత్తు మృతి చెందగా, స్థానిక మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్, మానవత దృక్పథంతో కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి, మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 5లక్షలు నష్టపరిహారాన్ని ఇప్పించారు. ఈ మేరకు శనివారం స్థానిక మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్, కంపెనీ ఉద్యోగుల సమక్షంలో రూ.5 లక్షల చెక్కును మృతి చెందిన బాధితుడి భార్యకు అందించారు. ఈ సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులు మాజీ కార్పొరేటర్, పోలీస్ అధికారులకు, కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# డాక్టర్ బాలగౌని వెంకట్‌కు జాతీయస్థాయి పురస్కారం

● మాడ్గుల మండలం అవురుపల్లికి చెందిన వెంకట్‌కు నేడు గుంటూరులో డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం ప్రతిభాపురస్కారం ● తల్లిదండ్రులను కోల్పోయి..కుటుంబ భారం, పేదరికం వెంటాడినా పట్టుదలతో ఎదిగి యువతకు ఆదర్శంగా వెంకట్ జీవితం ● సినీ గేయరచయితగా, గాయకుడిగా ప్రత్యేక గుర్తింపుతో 1500 లకు పైగా గేయాల రచన చేసిన వెంకట్‌గౌడ్ ● డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం ప్రతిభాపురస్కారం అందుకోనున్న బాలగోని వెంకట్‌కు స్థానికుల అభినంధనలు







జాతీయస్థాయి పురస్కారం అందుకోనున్న డాక్టర్ బాలగోని వెంకట్

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 25):** సాధారణ వ్యవసాయ కూలీ కుటుంబానికి చెంది చిన్నతనం నుండే పేదరికం వెంటాడినా.. విద్యార్థి దశలోనే తల్లిదండ్రులు బాలగోని వీరయ్య, యాదమ్మ దంపతులు దివంగతులైనా మొక్కవోని ధైర్యంతో అంచెలంచెలుగా ఎదిగి డాక్టరేట్ సాధించిన మాడ్గుల మండలం అవురుపల్లి గౌడజాతి ముద్దుబిడ్డ బాలగోని వెంకట్ జీవితం నేటి యువత ఆదర్శం. కృషి వుంటే మనుషులు ఋషులవుతారు అన్న పెద్దల సూక్తిని అక్షరాల నిజం చేస్తూ ఒకవైపు కుటుంబ భారం, చెల్లెల్ల పెళ్ళీలకు హైద్రాబాద్‌లోని ప్రైవేటుసంస్థల్లో పనిచేస్తూనే ఇంటర్, డిగ్రీ, పి.జి పూర్తిచేసిన ఈయన ఎం.ఏ గోల్డ్‌మెడల్ సాధించారు. చిన్నతనం నుండే తనకు ఇష్టమైన గేయరచనల్లో ప్రావీణ్యత సాధించి పాటలే ప్రాణంగా ఇప్పటివరకు 1500లకు పైగా ఉధ్యమ, సినీగేయాలు రచించి సినీ గేయ రచయితగా, గాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందిన వెంకట్ " పంచరత్న సినీగీత కవితా వైభవం " అనే అంశంపై 2022లో ఉస్మానియా యూనివర్సిటిలో పిహెచ్‌డి పూర్తిచేసి డాక్టరేట్ పొందారు. అదేవిధంగా గతయేడాది డిసెంబర్‌లో స్వాతి ఆర్ట్స్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన గోల్డెన్ స్క్రీన్ టీవి అవార్డుల సందర్భంగా బాలగోని వెంకట్ బెస్ట్ రైటర్ అవార్డును దక్కించుకుని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతులమీదుగా స్వాతి ఆర్ట్స్ క్రియేషన్స్ ఫౌండర్ , చైర్మన్ కె.వై. గిరిరాజ్ ఆధ్వర్యంలో అందుకున్నారు. చిన్నతనం నుండే కష్టపడి అంచెలంచెలుగా ఎదుగుతున్న వెంకట్‌గౌడ్ సినీ ప్రముఖులు, ప్రముఖ గాయకుల వద్ద గుర్తింపు పొందారు.



సినీ ప్రముఖులు చిరంజీవితో డాక్టర్ బాలగోని వెంకట్ (ఫైల్)

**నేడు జాతీయస్థాయి పురస్కారం అందుకోనున్న వెంకట్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు వెంకటేశ్వర మందిరంలో ఎస్‌పిఎల్‌టిఓ వారు ఈనెల 26న నిర్వహించే డాక్టర్ ఏపిజె అబ్ధుల్ కలాం నేషనల్ ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవంలో ఎంపికచేయబడ్డ వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న 32మందిలో బాలగోని వెంకట్ ఒకరు కావడం పట్ల స్థానికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నవి. కనీసం సెంట్ వ్యవసాయభూమి కూడ లేని పేద కుటుంబంలో జన్మించి స్వయం కృషితో ఉన్నతంగా ఎదిగిన బాలగోని వెంకట్ మాడ్గుల మండలవాసి కావడం స్థానికుల ఆనందానికి కారణమైతే ఆయన పట్టుదల, కృషి యువతరానికి ఆదర్శప్రాయమని స్థానికులు కొనియాడుతున్నారు.